# Our MULTILINGUAL VOICES

2021 శీతాకాలం | www.houstonisd.com/voices | 1వ ఎడిషన్, 2వ సంచిక

## తల్లిదండ్రులకు ఒక సందేశం ...

# ఓలాంగా గాథ



**ఫోటోలో ఓలాంగా కుడి వైపున ఉన్నది అతడి తల్లి బోరా, ఆవిడ తన కుట్టుపని నైపుణ్యాన్ని మెరుగుపరుచుకుంటూనే ఉన్నారు. అతడి ఎడమకు ఉన్నది, అతడి అక్క, తను అమెరికా నేషనల్ గార్డ్‌లో దేశానికి సేవలు అందిస్తోంది. ఓలాంగా ప్రస్తుతం ఒక రిజిస్టర్డ్ నర్స్ కావాలనే ధ్యేయంతో తన చదువును కొనసాగిస్తున్నాడు.**

ఎన్నో ఏళ్ల క్రితం అమెరికాకు వలస వచ్చిన ఎన్నో కుటుంబాలలో ఓలాష్‌కోకో వారి కుటుంబం కూడా ఒకటి. ఏడేళ్ల క్రితం కాంగోలోని తమ ఇంటిని విడిచి పెట్టి, తన తల్లిదండ్రులతో పాటు వలస వచ్చిన ఐదు మంది పిల్లల్లో ఓలాంగా ఒకడు. ఈ ప్రయాణాన్ని చేయలేనందుకు గాను, పెళ్లి అయ్యి ముగ్గురు పిల్లలు ఉన్న తన అక్కను ఆ కుటుంబం వదిలేసి రావాల్సి వచ్చింది. తన అక్కను వదిలి రావడం ఎంత బాధగా అనిపించిందో ఓలాంగా గుర్తు చేసుకున్నాడు; తనతో ఇప్పటికీ టచ్‌లో ఉన్నప్పటికీ, అక్కను మళ్లీ కలుస్తాడనే ఆశ తనకు లేదు.

కాంగో దేశంలోని అస్థిరత, అంతర్యుద్ధానికి దూరంగా పిల్లలకు మెరుగైన భవిష్యత్తును ఇవ్వడానికి అతడి తల్లిదండ్రులు ఇంటిని వదిలి వెళ్లాలని నిర్ణయించుకున్నారు. కెన్యాలో రెండు ఏళ్ల పాటు నిర్వాసితుల క్యాంప్‌లలో బస చేసి కష్టాలను ఎదుర్కొన్నారు. కాంగోలోని తమ ఇంటిని వదిలి టెంట్లలో బతకడాన్ని, అతను, అతని తోబుట్టువులు జీర్ణించుకోలేకపోయారు. అధ్వాన్నమైన పరిస్థితులు, దాదాపు ఎడారి లాంటి వాతావరణంలో వాళ్లు బస చేసిన టెంట్లు కూడా తరచుగా వరదల్లో కొట్టుకుపోయేవి. కెన్యాలోని పరిస్థితుల వల్ల, తమకు తాము సొంతంగా ఆహారాన్ని పండించుకునే అవకాశం కూడా లేకపోయేది, ప్యాక్ చేయబడిన ఆహారం మాత్రమే అందుబాటులో ఉండేది. ఈ పరిస్థితుల్లో, అతడికి సంరక్షుడిగా ఉండే తండ్రి అనారోగ్యం పాలై వైద్యుల పర్యవేక్షణలో చికిత్స చేయాల్సిన అవసరం పడింది.

కెన్యాలో రెండు ఏళ్లు గడిపిన తర్వాత, మెరుగైన జీవితం కోసం వారు చేపట్టిన ప్రయాణంలో రెండవ దశ నైరోబీలో మొదలైంది. అక్కడ, వాళ్ల తండ్రి ఆరోగ్యం కుదుటపడింది. అమెరికాలో జీవితం గడపాలనే ఓలాష్‌కోకో కుటుంబ ఆశ, 5 ఏళ్ల తర్వాత వాళ్లు చేసిన ప్రయాణం వల్ల నెరవేరింది.

నేడు, టెక్సాస్ రాష్ట్రంలోని హ్యూస్టన్ నగరంలో తాను, తన కుటుంబం 3 ఏళ్లుగా గడుపుతోన్న సమయాన్ని ఓలాంగా సంతృప్తితో గుర్తు చేసుకున్నారు. హ్యూస్టన్‌లో తనకు దొరికిన కొత్త జీవితానికి, హ్యూస్టన్ స్వతంత్ర స్కూల్ జిల్లాలోని టీచర్లు అందించిన సహాయ సహకారాలకు అతడు కృతజ్ఞత వ్యక్తం చేశాడు.

అమెరికాకు వలస రావాలని తన కుటుంబం తీసుకున్న నిర్ణయంపై ఎప్పుడైనా పశ్చాత్తాపం కలిగిందా అని ఎవరో ఓలాంగాను అడిగారు. "మొదట్లో, ఇక్కడికి రావడం గురించి నాకూ ఎన్నో సందేహాలు ఉండేవి. ఇక్కడ అంతా చాలా కొత్తగా అనిపించేది. ఇక్కడ మనం బతకగలమా? ఇక్కడ నివసించడం మొదలుపెట్టాక, ఆ భయాలన్నీ మెల్లగా మాయమైపోయాయి. ఆ తర్వాత మేము శిరిన్ గారిని కలిశాము, ఆవిడ మాకు మెంటర్‌గా మారారు. మా కుటుంబం సరైన మార్గంలోకి రావడంలో ఆవిడ సాయం చేశారు." అని చెప్పాడు.

అలా సరైన మార్గంలో నడవడం అనేది, ఓలాంగా అక్క ప్రిస్టా, నేషనల్ గార్డ్‌లోని మిలిటరీ విభాగంలో దేశానికి సేవ చేసేలా తోడ్పడింది. మా క్యాంపస్‌లలో ప్రఖ్యాతి చెందిన వాటిల్లో ఒకటైన వెస్ట్ సైడ్ HSలో చదువుకుంటున్నప్పుడు ఈ రంగంలోకి వెళ్లాలని ఆమెకు ఆసక్తి కలిగింది.


ఓలాంగా ఎంచుకున్న మార్గం, అతడిని వైద్య రంగంలో రిజిస్టర్డ్ నర్స్‌గా పని చేసే వైపు అడుగులు వేయించింది. తన చదువుల్లో మునిగి ఉన్నప్పటికీ ఏదైనా ఒక రోజు ప్రొఫెషనల్ డ్యాన్సర్ అవ్వాలనే తన ఆశయాన్ని మాత్రం తను వదులుకోలేదు. సినిమా రంగంలో పని చేస్తూ, డ్యాన్స్ నేర్పడం అంటే తనకు ఎంత ఇష్టమో ఎంతో ఉత్సాహంతో అందరికీ వివరిస్తాడు. "అసాధ్యం అంటూ ఏదీ లేదు. దేవుడు అసాధ్యాన్ని కూడా సుసాధ్యం చేస్తాడు." అని అన్నాడు.

వలస వచ్చేందుకు పూర్తి చేయాల్సిన అధికారిక ప్రక్రియ వల్ల ఓలాష్‌కోకో కుటుంబం ఎన్నో కష్ట నష్టాలను ఎదుర్కోవాల్సి వచ్చింది. అయినా వాళ్లు పట్టువదలకుండా ధైర్యంతో ఉన్నందువల్ల ఇప్పుడు వాళ్ల కుటుంబం బాగా వృద్ధిలోకి వచ్చింది; తన తండ్రి పూర్తిగా కోలుకుని ఇప్పుడు వ్యవసాయంలో శిక్షణ పొందుతున్నారు. ఓలాంగా తల్లి అయిన అబోరా, తన ఇంటి నుండి వారసత్వంగా పుణికిపుచ్చుకున్న కుట్టుపని నైపుణ్యాన్ని ఇంకా మెరుగుపరుచుకుంటూనే ఉన్నారు.

"ఇటీవలే అమెరికాకు వలస వచ్చిన వారికి మీరు ఇచ్చే సందేశం ఏంటి?" అని అడిగితే, ఓలాంగా తనకు తన కుటుంబానికి సాయం చేసిన స్కూళ్లకు, టీచర్లకు జిల్లా యాజమాన్యానికి ఎంతో కృతజ్ఞతతో ఉన్నానని బదులిచ్చాడు. విద్యాపరమైన ఇంటర్న్‌షిప్‌లు, స్పోర్ట్స్ క్లబ్‌లతో పాటు ఒక ఉమ్మడి కుటుంబం లాంటి సహాయకర కమ్యూనిటీలో భాగం అవ్వమని, జీవితంలో ఒక మంచి మార్పును చూడమని, అతను ఇతరులను కూడా ఆహ్వానిస్తున్నాడు.

గత మూడేళ్లలో, కష్టపడి పని చేసే అలవాటును ఓలాంగా వంటపట్టించుకున్నాడు. "కష్టపడి చేసే పని ఎప్పుడూ ఫలితాలను ఇస్తుంది. నీ కష్టాన్ని నూటికి నూరు శాతం పెట్టి, గర్వం లేకుండా బతికితే అందుకు ప్రతి ఫలంగా నూరు శాతం సంపద వస్తుంది" అని అతను చెప్పాడు.

## ఒక మంచి మాట



**నికోల్ మూర్**

హ్యూస్టన్ స్వతంత్ర స్కూల్ జిల్లా తరఫున మీకు నమస్తే. నూతన సంవత్సర శుభాకాంక్షలు! 2021 ఏడాది మనందరికీ సుఖ సంతోషాలను తీసుకు వస్తుందని మేము ఆశిస్తున్నాము. మన ప్రపంచంలో ఎన్ని మార్పులు వచ్చినా, ఒక్క విషయం మాత్రం మారదు - ఎప్పటికీ మా విద్యార్థులే మాకు మొదటి ప్రాధాన్యత. మీ చిన్నారి విజయవంతంగా ఎదగడానికి తల్లిదండ్రులుగా మీరు ఎన్నో విధాలలో తోడ్పడగలరు.

తల్లిదండ్రులు, తమ చిన్నారులు విజయవంతంగా ఎదగడానికి చేపట్టగల కొన్ని చర్యలు:

- చదవడానికి, వర్చువల్ గా నేర్చుకోవడానికి లేదా హోమ్ వర్క్ చేసుకోవడానికి ప్రశాంతమైన ప్రదేశాన్ని ఏర్పాటు చేయండి. చదువుకోవడానికి ప్రత్యేకమైన చోటును నిర్దేశించితే అప్పుడు చిన్నారులు మరింత శ్రద్ధగా ఏకాగ్రతగా చదువుకుంటారు.
- పుస్తకాలు, మ్యాగజిన్‌లు, న్యూస్ పేపర్‌లు, కామిక్ బుక్స్‌లను చేర్చి ఇంట్లోనే ఒక లైబ్రరీని రూపొందించండి. దీని వల్ల మీ చిన్నారిలో చదవాలనే ప్రేరణ వచ్చి, తద్వారా ఒక మంచి రచయిత / రచయిత్రి అయ్యే అవకాశం ఉంది.
- మీ చిన్నారి చదివే స్కూల్ టీచర్‌ను సంప్రదిస్తూ ఉండండి. తద్వారా, అసైన్‌మెంట్‌లన్నింటినీ చేయడం, అన్ని సబ్జెక్టులలో పాస్ అవడం వంటి విషయాలలో మీ చిన్నారి పురోగతిని పర్యవేక్షించవచ్చు. HISD వారి పేరెంట్ కనెక్ట్ పోర్టల్ **https://www.houstonisd.org/psc** ద్వారా కూడా మీరు పర్యవేక్షించవచ్చు
- అన్నిటికన్నా ముఖ్యంగా, స్కూల్ గురించి మీ చిన్నారితో రోజూ మాట్లాడండి. ఉదా. రోజూ రాత్రి భోజనం చేసేటప్పుడు, ఆ రోజు స్కూల్ ఎలా గడిచిందో చెప్పమని చిన్నారిని అడగండి. తద్వారా మీ చిన్నారి ఆలోచనలతో పాటు, తనకు ఏవైనా సమస్యలు ఉంటే నిరంతరం తెలుసుకుంటూ ఉండవచ్చు. వారికి ప్రేరణను ఇచ్చేలా వారిని ప్రోత్సహిస్తూ మాట్లాడండి.
- ఇందులో సహాయపడేందుకు మరో గొప్ప రిసోర్స్ HISD@Home **https://www.houstonisd.org/home**.

మన చిన్నారులతో మనం గడిపే సమయాన్ని సద్వినియోగం చేసుకుందాం. తల్లిదండ్రులకు, విద్యార్థులకు సహాయం అందించడానికి, HISD అడ్మినిస్ట్రేటర్లు, స్కూల్ సిబ్బంది ఎల్లప్పుడూ సిద్ధంగా అందుబాటులో ఉంటారు. 2021 సంవత్సరం అందరికీ విజయాలను అందించేలా నడుచుకుందాం.

**నికోల్ మూర్, Achieve 180 - ఏరియా సూపరింటెండెంట్**

## HISD | School Choice

HUNDREDS OF OPTIONS. ONE APPLICATION.

నిష్ణాతులైన మా మ్యాగ్నెట్ స్కూల్ లేటెస్ట్ అభ్యర్థులలో మీరూ ఒకరు అవ్వండి! మీ పరిజ్ఞానాన్ని నైపుణ్యాలను పూర్తి స్థాయిలో సానబెట్టేందుకు మీకు నచ్చిన మ్యాగ్నెట్ స్కూల్‌లో చేరడానికి, రిజిస్టర్ చేసుకోండి. ఈ వెబ్‌సైట్‌కు **https://www.houstonisd.org/enroll** వెళ్లి రిజిస్ట్రేషన్ ప్రక్రియను మొదలుపెట్టండి

## 2020-2021 పరీక్షల క్యాలెండర్

టెక్సాస్ ఎడ్యుకేషన్ ఏజెన్సీ వారి పరీక్షా క్యాలెండర్లు ఇప్పుడు రివ్యూ చేయడానికి అందుబాటులోకి వచ్చాయి. STAAR/ STAAR Alt మరియు TELPAS/ TELPAS Altకు సంబంధించిన అసెస్‌మెంట్ సమాచారాన్ని తెలుసుకోవడానికి **https://bit.ly/3psRRov** లింక్‌ను క్లిక్ చేయండి

## ముఖ్యమైన తేదీలు

**2వ దశ: నవం. 7, 2020 – ఫిబ్ర. 26, 2021***
**3వ దశ: ఫిబ్ర. 27, 2021**

*ప్రస్తుత HISD విద్యార్థులు బదిలీ కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఆఖరు తేదీ

## METRO విద్యార్థి ఛార్జీల సమాచారం

Metro, టెక్సాస్ రాష్ట్రపు హ్యూస్టన్ నగరంలోని ప్రధాన ప్రజా రవాణా ఏజెన్సీ. ఈ నగరంలోనే కాక దాదాపు హ్యారిస్ కౌంటీ అంతటా ఈ ఏజెన్సీ బస్సు, లైట్ రైల్, బస్ రాపిడ్ ట్రాన్సిట్, HOV మరియు HOT లేన్స్, పారా ట్రాన్సిట్ సర్వీసులను నడుపుతోంది.

మన ప్రాంతానికి సురక్షితమైన, శుభ్రమైన, నమ్మికైన, అందరూ యాక్సెస్ చేయగల, ఫ్రెండ్లీ ప్రజా రవాణా సర్వీసులను అందించడమే METRO ఆశయం.

### Metro విద్యార్థి ఛార్జీల సమాచారం
### కిండర్ గార్డెన్ నుండి 12వ తరగతి విద్యార్థులు

మిడిల్ స్కూల్ మరియు హై స్కూల్ విద్యార్థులు నగదు ద్వారా చెల్లించి (బస్సులో మాత్రమే) తమ విద్యార్థి ఐడీ కార్డు చూపించి 50 శాతం డిస్కౌంట్ పొందవచ్చు. ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులు కూడా నగదు ద్వారా చెల్లించవచ్చు (బస్సులో మాత్రమే). ఇందుకు తమ ఐడీ చూపాల్సిన అవసరం లేదు.

### విద్యార్థుల METRO Q® Fare Card

**విద్యార్థి METRO Q® Fare Cardను గానీ METRO Day Passను గానీ విద్యార్థులు పొందవచ్చు.**

మీ తల్లి/తండ్రి లేదా లీగల్ గార్డియన్ సంతకం చేసిన METRO ఫేర్ కార్డ్ రిజిస్ట్రేషన్ ఫారం కానీ ప్రస్తుత స్కూల్ ఐడీ కార్డ్, క్లాస్ షెడ్యూల్, ఎన్రోల్మెంట్ ఫారం, ప్రోగ్రెస్ రిపోర్ట్ కార్డ్ (స్కూల్ లెటర్ హెడ్ ఉన్నది) కానీ మీరు అందించాల్సి ఉంటుంది

ఈ కార్డు కోసం ఆన్‌లైన్‌లో గానీ, ఫారంను ప్రింట్ తీసి పోస్టు ద్వారా గానీ దరఖాస్తు చేసుకోవచ్చు. మరింత సమాచారం కోసం https://www.ridemetro.org/Pages/FareStudent.aspx లింక్‌ను క్లిక్ చేయండి

## మీరు అమెరికాలోని స్కూళ్లలో చదవడం ఇదే మొదటిసారి అయితే..

### రొటీన్ యాక్టివిటీలు, నెరవేర్చాల్సిన బాధ్యతలు

స్కూల్ అంతటా అమలు చేసే విలువలు, పద్ధతులు, రొటీన్ యాక్టివిటీల ద్వారా స్కూల్ సంస్కృతిని ఏర్పరిచి, తద్వారా పాజిటివ్‌గా ఉండే లెర్నింగ్ వాతావరణాన్ని, బలమైన అనుబంధాలను ప్రోత్సహిస్తారు. ఇవి నియమాల లాగా కాకుండా, అందరూ మెచ్చుకునే ఒక వాతావరణాన్ని ఏర్పరిచేందుకు ఉద్దేశించిన మార్గదర్శకాల వంటివి.

స్కూళ్లలో జరిగే రొటీన్ యాక్టివిటీలు, విద్యాపరమైన బాధ్యతల విషయంలో కొన్ని ఉదాహరణలు:

- ఒకే షెడ్యూల్‌ను అనుసరిస్తూ, క్లాస్ రూములను టీచర్లను రొటేట్ చేయడం
- అబ్బాయిలు, అమ్మాయిలు కలిసి చదువుకునే క్లాసులు
- మాట్లాడే ముందు చేయి ఎత్తి అనుమతి అడగడం
- ఎమర్జెన్సీ సందర్భాల్లో ఏం చేయాలో వివరించే డ్రిల్స్
- స్కూల్ విషయాలలో పాటించాల్సిన క్రమశిక్షణ
- క్లాసు రూం నుండి బయటికి వెళ్లడానికి క్యూ పద్ధతి పాటించడం
- యూనిఫాంను వేసుకోవడం లేదా వేసుకోకపోవడం
- క్లాసులను హాజరు కావడం, ప్రోగ్రెస్ రిపోర్ట్‌లోని గ్రేడ్‌ల ప్రాముఖ్యత
- స్వతంత్రంగా మరియు/లేదా నిశ్శబ్దంగా పని చేసుకోవడం
- చాలా సేపటి వరకు (సాధారణంగా 30 నుండి 90 నిమిషాల నిడివి ఉండే క్లాసులలో) కదలకుండా కూర్చోవడం
- కామన్ లాకర్ రూములో ఫిజికల్ ఎడ్యుకేషన్ క్లాసుల కోసం బట్టలు మార్చుకోవడం
- ఏ సమస్య వస్తే ఎవరిని సంప్రదించాలి అన్నది తెలిసేలా స్కూల్ సిబ్బంది బాధ్యతలపై అవగాహన పెంపొందించుకోవడం
- విద్యార్థులు, టీచర్ల మధ్య ఉండే సంబంధం, ఒకరినొకరు సంబోధించే తీరు

ప్రతి రోజును, ఒకే పద్ధతిలో, ప్రణాళికా బద్ధంగా ఒకే లాగా ఉండేలా వీలైనంత కృషి చేయాలి. స్కూల్‌కు ముందు, స్కూల్ ముగిశాక అనుసరించే షెడ్యూల్ కూడా ప్రతి రోజూ స్థిరంగా ఉండాలి. ఆ షెడ్యూల్‌కు ఒక ఉదాహరణ : నిద్రలేవడం, మొహం కడుక్కోవడం, బ్రేక్ ఫాస్ట్ చేయడం, బట్టలు వేసుకోవడం, పళ్లు తోముకోవడం, స్కూల్‌కు బయలుదేరి వెళ్లడం లేదా ఆన్‌లైన్ క్లాసులో జాయిన్ అవ్వడం. రోజు సంతోషంగా గడవాలి అంటే అందుకు ప్లానింగ్ ఎంతో ముఖ్యమైన అంశం!

### వలసదారు యువతను, చిన్నారుల సర్వీసుల మధ్య ఒక వారధిలా సమన్వయం చేయడం.

అమెరికా స్కూళ్లకు మొదటిసారి వచ్చిన విద్యార్థులను ఆహ్వానిస్తూ పరిచయపూర్వక శిక్షణను అందించడం.

https://brycs.org/schools/welcoming-and-orienting-newcomer-students-to-u-s-schools/ వెబ్‌సైట్ నుండి డిసెంబర్ 9, 2020 నాడు పొందినది.

## టెక్సాస్‌లోని ఇంగ్లీష్ విద్యార్థులకు సాయమందిస్తున్నాం

### హ్యూస్టన్ ISD సపోర్ట్ చేస్తుంది - https://www.houstonisd.org/Page/184314

భాషా పరమైన సదుపాయాలు

### విద్యార్థుల కోసం డిజిటల్ రిసోర్సులు

- భాషను, అక్షరాస్యతను పెంపొందిద్దాం
- ఉర్దూ, స్వాహిలీ, పోలిష్, కేరెన్, ఫార్సీ ఇంకా బర్మీస్ వంటి 6 భాషలలో డిజిటల్-ఏతర రిసోర్సులను కలిగి ఉంది http://bit.ly/3osYYf5

### తల్లిదండ్రుల కోసం రిసోర్సులు

### టెక్సాస్ ఎడ్యుకేషన్ ఏజెన్సీ సపోర్ట్ చేస్తుంది

టెక్సాస్‌లోని ఇంగ్లీష్ విద్యార్థులకు సాయమందిస్తున్నాం - http://bit.ly/3t69k8k

మీకు, మీ చిన్నారులకు మరింత మెరుగ్గా సాయం అందించడానికి వీలుగా, తల్లిదండ్రుల, కుటుంబాల సర్వేలో పాల్గొని TEAకు మీ అభిప్రాయాన్ని తెలియజేయండి.

## రెండు భాషలు మాట్లాడేలా చిన్నారిని పెంచడం

# ఇంగ్లీష్ నేర్చుకునే వారి భాషా నైపుణ్యంలో పురోగతిని ప్రభుత్వం ఎలా పర్యవేక్షిస్తుంది

టెక్సాస్ ఇంగ్లీష్ భాషా ప్రావీణ్య అసెస్‌మెంట్ సిస్టమ్ (TELPAS) అనేది, టెక్సాస్ పబ్లిక్ స్కూళ్లలో ఇంగ్లీష్ భాషను నేర్చుకుంటోన్న విద్యార్థుల ప్రావీణ్యాన్ని పరీక్షించే వార్షిక అసెస్‌మెంట్. విద్యాపరమైన ఇంగ్లీష్ వినియోగంలో ప్రావీణ్యం సంపాదించే మార్గంలో ఒక్కో విద్యార్థి ఎంత మేరకు పురోగతి సాధించారు అనే దానిని ఈ అసెస్‌మెంట్ అంచనా వేస్తుంది. ఈ అసెస్‌మెంట్, నాలుగు విభాగాల్లో ఇంగ్లీష్ భాషా ప్రావీణ్యాన్ని పరీక్షిస్తుంది - విని అర్థం చేసుకోవడం, మాట్లాడటం, చదవడం మరియు రాయడం.

విద్యార్థులు తమ నైపుణ్యాలను విద్యారంగంలో పూర్తి స్థాయిలో వినియోగించుకోవడానికి, ఇంగ్లీష్ భాషను నేర్చుకోవడంలో స్థిరమైన పురోగతి చూపించాల్సిన అవసరం చాలా ఉంది. TELPAS పరీక్షను రాయడానికి సిద్ధమవుతోన్న మీ చిన్నారికి సాయం చేయడానికి టెక్సాస్ ఎడ్యుకేషన్ ఏజెన్సీ (TEA) సిఫార్సు చేసిన కొన్ని యాక్టివిటీలను దిగువన పేర్కొన్నాము



- సాహిత్యంపై ఆసక్తి కలిగే వాతావరణాన్ని ఏర్పరచండి
- కలిసి లేదా విడివిడిగా పుస్తకాలు చదవండి
- ఆడియో బుక్స్ విని, ఆ పుస్తకంలోని ప్రధాన విషయాన్ని, పాత్రలను, అందులో ఏం నచ్చిందో చర్చించండి.
- రోజూ రాయడాన్ని అలవాటు చేయండి.
- కథలు చెప్పండి.
- రోజూ మాట్లాడండి

ఈ యాక్టివిటీలను ఎలా అమలు చేయాలో అనే విషయంపై మరింత సమాచారం కోసం దయచేసి ఈ లింక్‌ను చూడండి :

ఇంగ్లీష్: https://bit.ly/3clsG3q స్పానిష్: https://bit.ly/3iWMHOU

## హెరోడ్ ఎలిమెంటరీ స్కూల్

ఈ రోజుల్లో, చిన్నారులు రెండు భాషలలో మాట్లాడగలగాలి, రాయగలగాలి, రెండు సంస్కృతులనూ పాటించాలి అని అందరు తల్లిదండ్రులు ఆశిస్తున్నారు. వేగంగా మారిపోతోన్న నేటి ప్రపంచంలో ఒక భాష కాక, పలు భాషలలో కమ్యూనికేట్ చేయగలగడం అనేది ఒక నైపుణ్యం మాత్రమే కాదు, నిరంతరం ప్రతిఫలాన్ని ఇచ్చే ఒక గొప్ప సంపద. మీరు రెండు (లేదా అంతకంటే ఎక్కువ) భాషలలో ప్రావీణ్యులైతే, అపరిమితమైన అవకాశాలు దొరుకుతాయి; కాబట్టి మీ చిన్నారులు చిన్నప్పటి నుండే కనీసం రెండు భాషలలో అలవోకగా మాట్లాడగలిగే సామర్థ్యాన్ని అందిస్తే, వారి విజయానికి స్థిరమైన బాటను పరిచిన వారు అవుతారు.




**హెరోడ్ ఎలిమెంటరీ స్కూల్ యొక్క 25వ ద్విభాషా వార్షికోత్సవాన్ని జరుపుకుంటోన్న హిడాల్గో వారి కుటుంబం. వారి చిన్నారులు క్రిస్టెల్ హిడాల్గో (3వ) మరియు జోయెల్ హిడాల్గో (2వ) HISDO యొక్క పయనీర్ DL క్యాంపస్‌లో చదువుకుంటున్నందుకు సంతోషిస్తున్నారు. డ్యుయల్ లాంగ్వేజ్ ప్రోగ్రామ్, అందులో చేరిన విద్యార్థులకు అందించే ప్రయోజనాలను అందిపుచ్చుకునేందుకు ఆ కుటుంబ సభ్యులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నరు.**

HISDలోని హెరోడ్ ఎలిమెంటరీ స్కూల్‌లో పొందుపరచిన మిషన్ స్టేట్‌మెంట్‌ను మీరు చదివితే, ఖచ్చితంగా ఈ బాటలో నడవడానికే హెరోడ్ లోని టీచర్లు, నిర్వాహక సిబ్బంది చిత్తశుద్ధితో నడుం కట్టారు అని అర్థం అవుతుంది, "విద్యార్థులందరిలో సాంఘికంగా, మనోభావాల పరంగా, విద్యా రంగ పరంగా దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసేలా, ఒక ఆకర్షణీయమైన, మర్యాదను ఇచ్చి పుచ్చుకునే వాతావరణాన్ని నెలకొల్పడమే, గేరీ ఎల్. హెరోడ్ ఎలిమెంటర్ స్కూల్‌లో మా అందరి ఆశయం."

HISDలో మొదటి డ్యూయల్ లాంగ్వేజ్ ప్రోగ్రామ్‌ను తెరిచి 25 ఏళ్లు గడిచిన తర్వాత, చిన్నారుల్లో దాగి ఉండే నైపుణ్యాన్ని వెలికితీసేందుకు సాయపడే ద్విభాషా పరిజ్ఞానం అనే అవకాశాన్ని ఇస్తూనే ఉంది. రెండు భాషలలో, రెండు సంస్కృతుల్లో నిష్ణాతులైన నాగరిక పౌరులుగా అయ్యి తమ సమాజానికి, ప్రపంచానికి ఎంతో మేలు చేసేలా విద్యార్థులకు కావాల్సిన నైపుణ్యాలను, రిసోర్సులను అందించేందుకు చెమటోడ్చి పని చేసే టీచర్లకు, తల్లిదండ్రులు, నిర్వాహక సిబ్బందిని గుర్తు చేసుకుంటూ వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము.

రెండు భాషలలో, రెండు సంస్కృతుల్లో నిష్ణాతులుగా మారి తమ జ్ఞానంతో నైపుణ్యంతో సమాజానికి ఎంతో మేలు చేసేలా మా HISD విద్యార్థులను ప్రోత్సహిస్తూ, అందరూ కలిసి ఒక హెరోడ్ కుటుంబంలాగా కలిసిమెలిసి ఉన్నందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాము. మరింత సమాచారం కోసం, దయచేసి https://www.houstonisd.org/herodelem లింక్ చూడండి.

ప్రిన్సిపాల్: జీనా కోలియోన్

ఈమెయిల్ అడ్రస్ : gcolionh@houstonisd.org